విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 21, ఏప్రిల్ 2024 — 8 పేజీలు

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తుంది

మైదుకూరులో పుట్టా గెలుపు తథ్యం : డిఎల్

విశాలాంధ్ర - మైదుకూరు : మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్లో టిడిపి అధికారంలోకి రావడం మైదుకూరులో సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవడం తథ్యమని జోష్యం చెప్పారు. కొన్ని సర్వే సంస్థలకు కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని ఇచ్చి సర్వే చేయించుకున్నారన్నారు. తాను అనేక సర్వే సంస్థలను సంప్రదించానని జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు అన్నారు. ఒకసారి తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల పనికిరాని వ్యక్తి ఎమ్మెల్యే సీట్లో కూర్చున్నారు అన్నారు. పుట్టా సుధాకర్ యాదవ్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వైసిపి హంతకుల పార్టీ అని ఆరోపించారు. అంతకుడిగా ఉండి ఎంపీగా పోటీ చేస్తున్న వ్యక్తికి మద్దతు తెలపాలని ఆయన మామ తన దగ్గరికి వచ్చారన్నారు. తదనంతరం -7లో

అభివృద్ధిని గాలికి వదిలేసిన జగన్

కడప ఎంపీగా షర్మిల నామినేషన్ దాఖలు .. బలపరచిన తులసిరెడ్డి
వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైయస్ షర్మిలా రెడ్డి శనివారం నామినేషన్ పత్రాన్ని జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించారు. షర్మిలా రెడ్డి అభ్యర్థిత్వాన్ని తులసిరెడ్డి బలపరిచారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారన్నారు. తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు రోజురోజుకు ఆదరించడం ఎక్కువైతుందని కాంగ్రెస్ అభ్యర్థి షర్మిలారెడ్డి గెలుపు ఖాయం అని రాష్ట్ర పిసిసి చైర్మెన్ తులసి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటు ఉండే 9 పథకాలు తీసుకురావడంజరుగుతుందని ఆయన అన్నారు. ఒకటి రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, పది సంవత్సరాలు ప్రత్యేక హెూదా ఇస్తామని, మూడవది మహిళలకు వంట గ్యాస్ ధర 500 వరకు సిలిండర్ రేటు, నాలుగు ఐదు లక్షల రూపాయలతో ఇళ్లు అందిస్తామని, ఆరు యువతి యువకులకు లక్షల 50 వేలు ఉద్యోగాలు, ప్రతి ఇంటిలో ఒకరు లేదా ఇద్దరుకి నాలుగు వేల రూపాయలు పింఛన్ అందిస్తామని , వికలాంగులకు ఇంటివద్దే పింఛన్ పంపిణీ చేస్తామని., కుటుంబానికి ఆసరాగా ప్రతి మహిళకు 8500 పెద్ద కొడుకుగా అందిస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు పథకాలతో అధికారంలోకి రావడం జరిగిందనీ ఆరు పథకాలతో తెలంగాణలో రావడం జరిగిందనీ ఆంధ్రప్రదేశ్లో 9 పథకాలతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. షర్మిలారెడ్డి కడప లోక్‌సభకు పోటీ చేయాలని కడప ఎంపీగా చూడాలని స్వర్గీయ వివేకానంద రెడ్డి చివరి కోరిక. ఆ కోరికను నెరవేర్చేందుకు, వివేకానంద రెడ్డి ఆత్మశాంతి కోసం హస్తం గుర్తు మీద ఓటు వేసి వైయస్ షర్మిల రెడ్డిని కడప ఎంపీగా గెలిపించాలని డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వీరే: వైయస్సార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తులసి రెడ్డి సమక్షంలో బి ఫారంలను అందజేశారు. మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం (గుండ్లకుంట శ్రీరాములు) కడప అసెంబ్లీ నియోజకవర్గం (అఫ్జల్ ఖాన్), ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం (షేక్ మహ్మద్ పూల నజీర్), జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం (పాముల బ్రహ్మానంద రెడ్డి) బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం (ఎన్.డి.విజయ జ్యోతి), పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం (మూలంరెడ్డి ధ్రువకుమారరెడ్డి) అభ్యర్థులను ఆశీర్వదించి విజయంతో తిరిగి రావాలని కోరారు.

కూటమి దుష్ప్రచారాన్ని...

తిప్పికొట్టాలి

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : కూటమికీ ఇవే చివరి ఎన్నికలు కూటమి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని వైసీపీ సైనికులకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాజ్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన వైసిపి నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి కుటుంబానికి అందించామన్నారు. ఒక్కొక్క కుటుంబానికి లక్ష నుండి పది లక్షల వరకు అందించామన్నారు. 27 వేల కోట్ల రూపాయలు విద్యాభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఒక లక్షా 35 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఓట్లు అడిగే -7లో

అంగరంగ వైభవంగా హనుమంత సేవ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు జానకిరాముడు హనుమంతుని సేవపై నాలుగు మాడవీధులు ఊరేగింపుగా భాజాభజంత్రీలతో మేళతాళాలతో కోలాటాలు, చెక్కభజనలు, కేరళ వాయిద్యాల తో అంగరంగ వైభవంగా నాలుగు మాడవీధులు హనుమంతుని వాహనం మీద కోదండరాముడు భక్తులకు దర్శనమిచ్చాడు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జై శ్రీరామ్ జై వీరాంజనేయ అంటూ జైహనుమాన్ అంటూ రాముల వారిని ఆంజనేయుల స్వామిని మనసారా దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. శనివారం ఉదయం వేకువజామునే మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలతో ప్రారంభమై అనంతరం రామయ్య ముగ్ధమనోహర రూపంలో నవనీతకృష్ణ -7లో

ముగ్గురు పిల్లలతో కలసి తల్లి ఆత్మహత్య

కుటుంబ కలహాలతో గండిమడుగులో దూకి బలవన్మరణం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రం లోని చిలకలూరిపేటకు చెందిన వేముల నాగరాణి (30) తన ముగ్గురు పిల్లలు నవ్యశ్రీ (10), దినేష్(6),జాహ్నవి(3)తో కలసి గండి మడుగులో దూకి బలవన్మరణానికి పాల్పడిన విషాద ఉదంతం ఆకుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.అభం శుభం తెలియని ముక్కు పచ్చలారని చిన్నారులు జన్మనిచ్చిన తన తల్లి చెప్పినట్లుగానే ఆమె వెంట నడిచారు. వారికి తెలియదు మరి కాసేపట్లో మృత్యుఒడిలోకి చేరుతామని, భార్య భర్తల మధ్య వివాదం కాస్తా ముక్కుపచ్చలారని చిన్నారుల ప్రాణాలను అర్థాంతరంగా బలిగొంది.ఆతల్లికి ఎంత కష్టం వచ్చిందో ఏమో భర్తపై కోపంతో పిల్లల ఆయుష్షును అర్థాంతరంగా ముగించేస్తూ క్షణికావేశం తో కర్కశమైన పాషాణంతో తన ముగ్గురు పిల్లలను ఒక్కసారిగా మడుగు నీటిలోకి తోసి తానూ ప్రాణాలొదిలిం ది. గాలివీడు ఎస్సై వెంకటప్రసాద్ కథనం మేరకు మృతురాలి తల్లి రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. గాలివీడు సచివాలయంలో గ్రామ వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న వేముల విక్రమ్ మృతి చెందిన భార్య నాగరాణి తన ముగ్గురు పిల్లలతో కలసి మండలకేంద్రంలోని చిలకలూరిపేటలో నివాసముంటున్నారు.అయితే కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం లేకపోవడంతో విక్రమ్ వాలంటీర్ గా వుంటూ ఆటో నడిపేవాడు.ఇదే క్రమంలో మద్యానికి బానిసై పరాయి మహిళతో అక్రమ సంబంధం కొనసాగించాడు.ఇదే విషయమై పలుమార్లు భార్యాభర్తల మధ్య వివాదం నెలకొంది.శుక్రవారం రాత్రి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో రాత్రంతా మనస్తాపానికి గురైన మృతురాలు నాగరాణి శనివారం వేకువ జామున 3 గంటల ప్రాంతంలో తన ముగ్గురు పిల్లలను వెంటబెట్టుకుని వెళ్లి గండిమడుగులో దూకి ప్రాణాలొదులుతున్నట్లు తల్లికి చారవాణి ద్వారా సమాచారం ఇచ్చింది.వెంటనే పోలీసులకు సమాచారం అందించిన కుటుంబ సభ్యులు గండిమడుగు వద్దకు వెళ్లి అన్వేషించగా నీటి గట్టున ఉన్న చారవాణి,పాదరక్షాల ఆధారంగా మడుగులోకి దూకి మృతదేహాలను వెలికితీశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి : రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీలోని గాంధీనగర్ కాలనీలో ఎన్డిఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నకు కమలం గుర్తు మీద ఓటు వెయ్యాలని మరియు కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయాలని గడపగడపకు వెళ్లి ప్రజలను కోరుకోవడం జరిగినది. ప్రజలు ఎన్డీఏ కూటమికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు చాలా సంతోషంగా ఓటు వేస్తామని తెలియపరుస్తున్నారు. ఈ ప్రచారంలో జనసేన పార్టీ సమన్వయకర్త బసవి రమేష్ తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ యంగ్ డైనమిక్ లీడర్ రితీష్ రెడ్డితెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగళ రెడ్డి జనసేన మండల నాయకులు తరుణ్ జన సైనికులు అనిల్ కుమార్ వెంకటసుబ్బయ్య సుధీర్ శివ ప్రసాద్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేశారు.

ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రామాపురం : మండల కేంద్రమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన గడికోట శ్రీకాంత్ రెడ్డిని మిథున్ రెడ్డిలను గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి తన తనయుడు సందీప్ రెడ్డిలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గడికోట మోహన్ రెడ్డి మాట్లాడుతూ అనేక పథకాల ప్రవేశపెట్టాడని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాడని ఆయన అన్నారు ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షం వారు అనేక విమర్శలు చేస్తున్నారని జగన్ మోహన్ రెడ్డికి ప్రజల అండ మెండుగా ఉన్నదని ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి రామాపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి జెడ్పిటిసి సభ్యుడు రమణ స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి ప్రచార కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి. శ్రీధర్ రెడ్డి సర్పంచులు వెంకటరెడ్డి మునీర్ భాష వెంకట్రాంరెడ్డి రామాంజనేయులు ప్రముఖ కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఆదిరెడ్డి. బాబు. మహబూబ్ బాషా ఇంతియాజ్ రాము చెన్నారెడ్డి, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసీపీలో వంద కుటుంబాల చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామంలో రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, శెట్టి పల్లె సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుండి వైసీపీ పార్టీలో 100 కుటుంబాలు చేరారు.పార్టీ కార్యాలయంలో వైసీపీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అనంతరం కొత్తపేట గ్రామ ప్రజలు మాట్లాడుతూ టిడిపి పార్టీలో ఉన్నా కూడా సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు కూడా లబ్ధి చేకూరిందన్న కొత్తపేట గ్రామ ప్రజలు సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి తాము వైసీపీలో చేరామన్నారు.

పెద్ద దర్గా ఉరుసు గోడపత్రాలు విడుదల



విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక దర్గా -ఏ- గఫారియా ఉరుసు ఉత్సవాల గోడపత్రాలు విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం ఎస్సై ఋషికేశవరెడ్డి హాజరయ్యారు. ఋషికేశవరెడ్డి దర్గా కన్వీనర్ ఇస్మాయిల్ సభ్యులతో కలిసి ఉరుసుఉత్సవాల గోడపత్రాలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం దేశంలో కమలాపురం దర్గా గుర్తింపు పొంది ఉందని ప్రతి సంవత్సరం లాగే ఉరుసు ఉత్సవాలు ఈనెల 22ని శాన్ తో ప్రారంభమై 23గంధం. 24న. ఉరుసు. 25.న తహలీల్ వరసగా ఉత్సవాలు నాలుగు రోజులపాటు నిర్వహి స్తారన్నారు.

తిమ్మసముద్రంలో సుగవాసి ప్రసాద్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీలోని గ్రామలలో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారాన్ని రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాఅన్న రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యంని మీ సంపూర్ణ మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో బాగంపల్లి గ్రామం కుంటలముందరకు చెందిన 20 కుటుంబా లు చేరిక సుండుపల్లె మండలం తిమ్మసము ద్రం గ్రామంలో సుగ వాసి ప్రసాద్ బాబు సమక్షంలో కుంటల ముందరకు చెందిన 20 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిం చారు. జనార్ధన్, ఆనంద్, ప్రవీణ్, అంజి,సిద్దయ్య, దేవా, నాగార్జున, అంజి,ఉత్తయ్య, రెడ్డయ్య,మహేష్, రమేష్, సూరి, జయచంద్ర, రామంజులు, గజ్జి రెడ్డయ్య, ఆనంద్, చెంబు,సావు రెడ్డయ్య, శివసాయి, సహదేవాలు చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మస్తాన్, శివరాం నాయుడు, చంద్రశేఖర్ రాజు, కుళ్లాయప్ప, మారుతీ, సిద్దయ్య, తిమ్మసముద్రం పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు: తిమ్మసముద్రం శ్రీ ఆజనేయ స్వామి, శివాలయం,ఎపూరమ్మ ఆలయాలలో రాజంపేట నియోజవర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

ప్రతేక పూజలు నిర్వహించారు.అనంతరం రెడ్డంపల్లెలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జన్మదిన సందర్భంగా రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు కేక్ ను కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, ప్రముఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమాన్ని కోరే పార్టీని ప్రజలే ఆదరిస్తారు: వైసీపీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి శివలలితమ్మ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఫయాజ్ అహమ్మద్, వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాషా,జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ శనివారం రాయచోటి పట్టణం 13 వ వార్డులో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి గడికోట శివ లలితమ్మ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాషా,జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ వైఎస్సార్ సీపీ శ్రేణులు. స్థానిక వార్డు కౌన్సిలర్ ఫయాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో గడికోట శివలలితమ్మ ఇంటింటికి వెళ్లి ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వారికి మైనార్టీ మహిళలు అపూర్వ మైన అందిస్తూ రాబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మా సంక్షేమ పథకాలను మళ్ళీ మా గడపకు వచ్చేలా రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు చంద్రబాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచవ్యాప్తం గా గుర్తింపు పొందిన నాయకుడు చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి లు అన్నారు. శనివారం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నగరంలోని లక్ష్మీ రెడ్డి ఆఫీస్ నందు కేక్ కట్ చేసి బాబు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకెళ్లడం ద్వారా భారతదేశ వ్యాప్తంగానే కాకుండానే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని అన్నారు. తొలుత పార్టీ నేతలు కేక్ కట్ చేసి తమ అధినాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రం 20 సంవత్సరాలపాటు వెనక్కి నెట్టి వేయబడిందన్నారు. ఇటువంటి తరుణంలోరాష్ట్రానికి చంద్రబాబు ఆవశ్యకత ఉందని గుర్తిస్తూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. రానున్నకాలంలో చంద్రబాబ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మన రాష్ట్రానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, జయరామిరెడ్డి, నాసర్ అలీ, పాలకొండ మాజీ చైర్మన్ ఓబులరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ జాకీర్, ఇలియాస్, ఇమ్రాన్, వెంకటేష్, బుర్రి రాజా, పల్లె సుధాకర్ రెడ్డి, నారాయణ యాదవ్, రవిశంకర్ యాదవ్, రవి ,వీరభద్రయ్య ,మహిళ నాయకురాలు విజయలక్ష్మి, చిప్పగిరి మీనాక్షి ,బీదొల్ల స్వర్ణలత ,రామలక్ష్మమ్మ ,స్వర్ణలత, నిర్మల, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ బంగ్లా వద్ద చలివేంద్రం వద్ద శనివారం చల్లని మజ్జిగ పంపిణీ చేసినట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో ఐదు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేసవికాలంలో ఏప్రిల్ మే 2 మాసాలు చల్లని నీళ్లు చల్లని మజ్జిగ ప్రజలకు పంపిణీ చేయడం ఎంతో ఉపయోగకరమైన మంచి కార్యక్రమాన్ని తమ సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మానవసేవే మాధవసేవ అనే గాంధీ సిద్ధాంతం ప్రకారం ప్రతి సంవత్సరం సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో మా సంఘం ద్వారా దాతల సహకారంతో ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. రాయచోటి పట్టణంలోని డైట్ కార్యాలయం ఎదురుగా ఉన్న భాషా జిరాక్స్ ధర్మకర్త మహబూబ్ భాష మజ్జిగ పంపిణీ చేసిన సహకారంతో దాదాపు 500 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేశామని ఆయన అన్నారు.

36వ వార్డులో వరద ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు సూపర్‌బజార్ రోడ్డు, గీతాశ్రమం నందు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్ధులను గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహాశక్తి కింద 18ఏళ్లు నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1500, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి సంవత్సరానికి రూ.15వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితం, అదేవిధంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు ప్రయానం, నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు వంటి పథకాలు అందిస్తామని ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, స్ధాణిక నాయకులు, మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, తిరుమల నాథ్, ఉమ్మడిశెట్టి సత్యం, వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, భోగా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసీపీలోకి చేరిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ షేక్ హాసన్ ఆధ్వర్యం లో టిడిపి నుండి 350 కుటుంబాలు మాజీ కౌన్సి లర్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ బద్వేల్ నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి రెడ్డి. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డిమాట్లాడుతూ అవినీతి లేని పరిపాలన, గడప వద్దకే సంక్షేమం తీసుకువచ్చిన ఘనత కేవలం మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని, అటువంటి సుపరిపాలన మళ్లీ మనం కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, గోపాలస్వామి, మున్సిపల్ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్ధారెడ్డి కౌన్సిలర్లు డైరెక్టర్లు చైర్మన్లు పార్టీ క్రియాశీలక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాచమల్లుకు మద్దతుగా రాఘవేంద్ర రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో గల అపార్ట్‌మెంట్‌లలో మరియు గోపవరం పంచాయతీ లోని పొట్టిపాడు రోడ్డు, కాల్వకట్టలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి తనయుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి(ఆర్ఆర్ఆర్) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మరియు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించి మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కుల,మతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథఖాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అని అన్నారు. ఎమ్మెల్యేగా మరొక్కసారి రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని, ఎంపీగా అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాతకోట విజయ్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

అవినీతినీ తరిమికొట్టి అభివృద్ధికి ఓటేయ్యండి : బీజేపీ

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ములో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేసి రానున్న ఎన్నికలలో అభివృద్ధికి ఓటేయ్యాలమి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదిపిరాళ్ళ గోవర్ధన్ రెడ్డి ఓటర్లను కోరారు.శనివారం ఉదయం మండలంలోని గంగులనారాయణపల్లె, పొన్నంపల్లె, సి. కొత్తపల్లె గ్రామాలలో స్థానిక టీడీపి నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే సీఎం చంద్రబాబు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కాబట్టి రానున్న ఎన్నికల లో కడప పార్లమెంట్ కు పోటీచేస్తున్న భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు, జమ్మలమడుగు ఎమ్మెల్యేఅభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నేతలు సూర్యాపేద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పెద్ద మునిరెడ్డి మాజీ ఎంపిటిసి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రదాతను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - చెన్నూరు : విద్య కోసం ఎంతో చేయూతనందించిన విద్యాప్రదాత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ఆశీర్వదించాలని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కమలాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న రామిరెడ్డి ఫార్మసీ కాలేజీలో విద్యార్థులను, లెక్చరర్స్ ను, స్టాఫ్ ను ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ రెడ్డి మాట్లాడుతూ కమలాపురంలో మూడో సారి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి హ్యాట్రిక్ సాధిస్తారని, అత్యధిక మెజార్టీతో గెలుపొందడం తధ్యమని ఆయన పేర్కొన్నారు. విద్య కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం నాడు నేడు, అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యాదీవెనా లాంటి ఎన్నో పథకాలను ప్రవేశా ఎట్టి అమలు చేస్తున్నారని, అలాంటి విద్యాప్రదాతకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీగా పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డిని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు సాయి దత్త, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, నగర అధ్యక్షుడు సందీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

లిఫ్టు కూలి 9 మందికి గాయాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డు మార్గంలో వున్న వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో శుక్రవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని లిఫ్ట్ కూలి అందులో ఉన్న చిన్నమండెం మండలం వండాడి గ్రామానికి చెందిన వారు తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రి యజమాన్యం తూతూ మంత్రంగా వైద్య సేవలు అందించి బాధితులు ఇంటికి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులు ఇంటికి వెళ్లకుండా మా పరిస్థితి ఏమిటని ఆసుపత్రి ముందర ధర్నాకు దిగారు. బాధితులు ఇంటికి వెళ్లకుండా యాజమాన్యం ఏ విధంగా న్యాయం చేస్తారని వేచి ఉన్నారు. కూలీ నాలి చేసుకునే మాలాంటి వాళ్లకు యాజమాన్యం పట్టించుకోకుండా వైద్యం చేస్తే మా ఇంట్లో పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి వైపు నుంచి పూర్తి స్థాయిలో తప్పు వుందని, వైద్యం చేసి మాకు న్యాయం చేయాల్సిన వైద్యులే ఇలా నిర్లక్ష్యంగా వెళ్ళమనడం సమంజసం కాదని వారు ఆందోళన వ్యక్తం చేసారు. శుక్రవారం రాత్రి రాయచోటి లోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో లిఫ్ట్ రోప్ తెగిపోయి ప్రమాదవశాత్తు గాయపడిన వండాడికి చెందిన తొమ్మిది మంది గ్రామస్తులను రాయచోటి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అక్కడకు చేరుకొని పరామర్శించారు. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి బాధితులకు న్యాయం జరుగుతుందని సర్ది చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా ఆయన ఆసుపత్రి వర్గాలకు తెలియజేశారు.

వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 25 వ డివిజన్ కార్పొరేటర్ సూర్య నారాయణ ఆధ్వర్యంలో కడప వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వై.యస్. అవినాష్ రెడ్డి, శాసనసభ అభ్యర్థి ఎస్.బి. అంజాద్ బాషా గెలుపు కొరకు ఎన్ ఆర్ ఐ లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాస్ బి.హెచ్ మాట్లాడుతూ తెలంగాణలో ఈ మధ్యనే జరిగిన సర్వాతికా అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసింది అనేది జగమెరిగిన సత్యం ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం తెలంగాణ నాయకులు తెలంగాణలో మాకు బీజేపీ పొత్తు లేదని ప్రకటిం చారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయ నప్పుడు పొత్తు విషయం ప్రకటించాల్సిన అవసరం లేదనేది ప్రజలు గ్రహించాలి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం కు చేసిన అన్యాయం ఇంకా రాష్ట్ర ప్రజలు మరచి పోలేదు ఇంకా 20 సం:ల వరకు కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్రంలో స్థానం లేదనేది సత్యం కేవలం వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ఓట్లు చీల్చాలనే ఒకే ఒక దురుద్దేశంతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివ కుమార్ తో చంద్రబాబు కుమ్మక్కై తెలంగాణలో మేము అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి సహా యం చేశాం పార్ల మెంట్ ఎన్నికల్లో కూడా సహాయం చేస్తాం రాష్ట్రానికి మోసురుపల్లి షర్మిల శర్మ ని పంపి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఓట్లు చీల్చే విధంగా కాంట్రాక్ట్ చేసుకున్నారనేది అక్షర సత్యం అని తెలిపారు.ఎన్ ఆర్ ఐ షేక్ ఆన్సర్ బాషా మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు మరల అందాలన్న పేద ప్రజల పిల్లలకు ఉన్నత విద్య, ఆరోగ్యం అందాలన్న ముఖ్యమంత్రి గా వై.యస్. జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేసుకోవలసిన అవసరం ఉందని అందుకే ప్రజలు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వై.యస్. అవినాష్ రెడ్డి, శాసనఅభ్యర్థి ఎస్.బి. అంజాద్ బాషా ఫ్యాన్ గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జిలాన్ యూఏఈ గావర్ణింగ్ కౌన్సిల్ సభ్యులు, బాబు భై, షేక్ గయాజ్, షేక్ అబ్రార్, షేక్ ఇలాహి, సాదిఖ్ లీడర్ , ఫైరోజ్, సద్దాం, జావేద్, షబ్బీర్, ఎజాస్ బి.హెచ్, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: చల్లా మహేష్ యాదవ్, చల్లా పావణి యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం సంధర్భంగా పట్టణం లోని స్ధానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 1000 మంది పాల్గొన్నారు. వారికి రుచికరమైన భోజనాన్ని అందించారు.

సుధీర్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు అభివృద్ధి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తోనే సాధ్యపడుతుందని మండల ఎంపిపి దంపతులు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి లు అన్నారు. శనివారం ఉదయం మండలంలోని పెద్దకొమెర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి దంపతులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికలలో కడప ఎంపీ గా అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే గా సుధీర్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరెడ్డి నేతలు మోహన్ రెడ్డి,చిన్న కొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలం లోని ఎస్ వెంకటాపురం గ్రామం నందు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా ఎస్ వెంకటాపురం గ్రామం నందు టిడిపి నాయకులు పి. కృష్ణ, రత్నం బాబుల ఆధ్వర్యంలో 10 కేజీల కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, అట్లూరు మండలం టిడిపి అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,మండల టిడిపి నాయకులు రాజశేఖర్ రెడ్డి,రెడ్డయ్యలు హాజరయ్యారు. అనంతరం ఎస్ వెంకటాపురం గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు యేసయ్య, గాలి పెద్ద ఓబయ్య, శీలం. చంటి,పిట్టి. తిరుపాల్, కోటపాటి. వంశీ, కోటపాటి పెంచలయ్య,రామ దాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన ఇంటి వద్దకు చేర్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి, కొత్త మాదిగ పల్లి, ఎస్టీ కాలనీ,లో జిల్లా బీసీ నాయకులు విజయభాస్కర్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిపాలన విధానం ఇంటి వద్దకే చేర్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ప్రతిఇంటికి ఒక లక్ష నుంచి ఐదు లక్షల వరకు ఈ రోజున మేలు జరిగిందంటే కేవలం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన ఆరోజు సుదీర్ఘ పాదయాత్రలో పేదల పడుతున్న కష్టాలను తన కళ్లారా చూసి చెల్లించి నవరత్నాల పథకాలు తీసుకొచ్చి వాటి ద్వారా ప్రతి పేదవాడు, మధ్యతరగతి కుటుంబాల కష్టాల నుండి గట్టెక్కించి ఈరోజు పేద ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చూస్తున్నాడన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరుకున్నది ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకుండా సుభిక్షంగా జీవించాలన్నదే ఆయన ఆశయమన్నారు. ఆయన ఆశయంలో భాగంగానే ఈరోజు నవరత్నాలు పథకాలు పెట్టి వాలంటరీ వ్యవస్థ పెట్టి ప్రతి గుమ్మం ఇంటి దగ్గరికి సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి కాబట్టి మనమందరం కూడా మరొక్కసారి జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జగన్ పాలనలో యువతకు పెద్దపీట: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ పాలనలో యువతకు పెద్దపీట వేశారనిఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మండలం కాటిమాయకుంట హరిజన వాడలో 40 మందికి పైగా యువకులు టి డి పి, జనసేన పార్టీలను వీడి వైఎస్ఆర్ సిపి లో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీకాంత్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూజగన్ పాలనలో పేదలకు, అన్ని వర్గాలకు మేలు జరిగిందన్న నమ్మకంతోనూ, రాయచోటి ప్రాంతం అభివృద్ధి చెందుతున్న ఆలోచనలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు అధికమవుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇస్తామన్నారు. ముఖ్యంగా యువత అభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఏకకాలంలో 1.50 లక్షల మందికి సచివాలయాలలో శాశ్వత ఉద్యోగాలు,వైద్య ఆరోగ్య శాఖలో 50 వేలు ఉద్యోగాలను జగన్ ప్రభుత్వం నియామకాలు చేపట్టిందన్నారు .పార్టీలో చేరిన వారిలో బుసపోగుల వెంకట రమణ,శివ,మనోహర్,గంపాల చింటు, మహేష్, రెడ్డెయ్య, హరిజన్, నాగేంద్ర,సాయి, రెడ్డిశేఖర్, పురుషోత్తం, అందాల శివ తదితరులు ఉన్నారు. కాటిమాయ కుంట కస్పాలో మధు కుటుంబం వైసీపీలో చేరింది.

ఓటు హక్కు సద్వినియోగంతో మెరుగైన పాలన సాధ్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓటు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు ఓటు హక్కు సద్వినియోగంతో మెరుగైన పాలన సాధ్యం అని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి బి.లీలా రాణి పేర్కొన్నారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం ఇఆర్ఓ ఆధ్వర్యంలో ఓటు అవగాహన పై భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో ఇఆర్ఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేసత్తా యువతకే సాధ్యం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవ సమాజ స్థాపనకు ఓటే మార్గం అన్నారు. ప్రతి ఓటరు ఓటు వేసే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. ఓటు వేయడా నికి ఓపిక కలిగి ఉండాల న్నారు. ఓటు అనే రెండు అక్షరా లకు వ్యవస్థను మార్చే శక్తి ఉం దన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప హక్కు ఓటు అన్నారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారి తహశీల్దారు ఆర్ శివరాముడు, డిప్యూటీ తహశీల్దారు డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఏ సిద్దేశ్వరరావు, ఎంఈఓ లు పోతురాజు రామయ్య, సుందరంబాబు, వెలుగు ఏపిఎం రవికుమార్, సిసి వంకాయలు మహేష్, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఓటు హక్కు అవగాహన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

ఖాజీపేటలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి శెట్టిపల్లె అశోక్ కుమార్ రెడ్డి (బాబ్జి) రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ గౌస్ లజాం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి జగనన్న ముఖ్యమంత్రి గా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారు. అక్క చెల్లమ్మలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మోసం చేసిన పచ్చ పార్టీకి ఓటు వెయ్యద్దు ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆసరా చేయూత ఇచ్చి ఆదుకున్న జగనన్న కు అండగా నిలవాలి ప్రతిపక్ష పచ్చ పార్టీలు చేసే అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే రఘురామి రెడ్డి ని ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డి గంగాధర్ రెడ్డి, ఖాజీపేట ఎంపీపీ బి.అభూభకర్ సిద్దిక్, పుల్లూరు సర్పంచ్ ఇరగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల ఖరిముల్ల, మండల కన్వీనర్ డి.మురళి మోహన్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీన దస్తగిరి, కో-ఆప్షన్ మెంబర్ మూన్వర్, ఖాజీపేట జడ్పీటీసీ, మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు స్థానిక వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అగ్నిమాపక ఇన్చార్జ్ అగ్నిమాపక అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం లక్కిరెడ్డి పల్లిలోని శ్రీ నందా హైస్కూల్లో అగ్ని ప్రమాదాల నివార ణపై విద్యార్థులకు అవగాహన విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తల గురించి విన్యాసాల ద్వారా వివరించారు. ఇంటి వద్ద అగ్గిపుల్లల తో ఆడుకోకూడదని చిన్న నిప్పులు పెద్ద మంటలుగా ఏర్పడి ఇండ్లలోని గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు దూరంగా ఉంచాలన్నారు. పెద్ద పెద్ద పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు ఎలా ఎదుర్కోవాలన్న విషయాలు విన్యాసా లు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, ఫైర్ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఉందాం !

ఏమరపాటు వద్దు..జాగురూకత తప్పనిసరి : శ్రేణులకు రితీష్ రెడ్డి సూచనలు

విశాలాంధ్ర-అట్లూరు : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ శ్రేణులు జాగురూకతతో వ్యవహరించడం ద్వారా పార్టీ విజయానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు రితీష్ రెడ్డి, ఉమ్మడి బద్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి రోశన్న పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీలో మండల పార్టీ సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచురి సూర్యనారాయణ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ రెడ్డయ్య, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడటంతో ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల వద్ద వారితో మమేకమై ఉండాల్సిన అవసరం ఉందని పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లోని హామీలను ప్రజలకు వివరించడం ద్వారా వారికి భరోసా కల్పించిన వారమవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. తద్వారా ప్రజలను చైతన్యపరిచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగుమం చేయాల్సిన గురుత బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాలలో ఏమరపాటు తగదని విహత్మకంగా అడుగులు వేయడం ద్వారా ఓట్లు సాధించాల్సిన అవశ్యకత ఉందన్నారు. పార్టీలో చేరిన కొత్త వారితో సీనియర్లు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లామని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసి మెజార్టీ సాధించేందుకు కష్టపడి పని చేయాలని సూచించారు. నారా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం కొండూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూకరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, కొండూరు సర్పంచ్ సుధా, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ పి రాజారెడ్డి, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, కొల్లు వెంకట సుబ్బారెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, కోటపాటి నరసిం హులు, ఈశ్వర్ రెడ్డి, పొత్తపి నరసింహ, జయకృష్ణారెడ్డి, ఈటెమస్తాన్, ఈశ్వరయ్య, టిఎన్ఎస్ఎఫ్ జగదీశ్వర్ రెడ్డి, కళాశాల, ఏవోసుధాకర్ రెడ్డి, శివయ్య స్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరులోని శ్రీ వినాయక ఆలయంలో వడ్డెర సంఘం పెద్దలు వల్లెపు మల్లికార్జున, యామల సిద్దేశ్వర, చల్లా నారాయణ, కుంచవు సుధాకర్ అధ్వర్యంలో వడ్డెర సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు వందనపల్లి రవి, ఉపాధ్యక్షులు పందిబోటి చిట్టిబాబు, అధ్యక్షులు బత్తల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వల్లెపు నరసింహులు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి వెంకటరమణ, కార్యదర్శి పుల్లగంటి చంద్ర, కోశాధికారి మల్లిబోయిన కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరి కొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బత్తల విజయ్ కుమార్ మాట్లాడుతూ బాల బాలికల కు విద్య వైద్య సదుపాయాలు కల్పించుటకు కృషి చేస్తామన్నారు.మన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మన అందరిలో రాజకీయ చైతన్యం పెరగాలన్నారు. రాజకీయ చైతన్యం లేక వెనుకబడి ఉన్నామన్నారు. అభివృద్ధి లో కూడా చాలా వెనుకబడి ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కులస్థులకు ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మనం అందరం కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి మన సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. రాజకీయ పార్టీలకు, అధికారులకు మన సత్తా ఏమిటో చూపించాలని సంఘాన్ని కోరారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - బద్వేలు : రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి వారికి ఉత్తమ సేవలు అందించాలని ఏడిఏ మర్రి పాటి నాగరాజ అన్నారు. బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల గ్రామ మండల వ్యవసాయ అధికారులకు ఖరీఫ్ సాగు పై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ సంబంధించి అన్ని వివరాలను ఆయా గ్రామ రైతుల వద్ద నుంచి అధికారులు సేకరించాలన్నారు. విత్తనాలు ఎరువులు సంబంధించి వివరాలు సేకరించాలన్నారు. అంతే కాకుండా చౌడు నేలలు ఉన్న భూములలో మట్టి పరీక్ష నమూనాలు కచ్చితంగా నిర్వహించాలన్నారు.అలాగే నీటి పరీక్ష నమూనాలు కూడా సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపాలని తెలిపారు.రైతు భరోసా మ్యాగజైన్‌లా వచ్చిన వివిధ రకాల పంటలు వాటిలో వచ్చే తెగుళ్ళు, పురుగులు వాటి యొక్క నివారణ చర్యలు గురించి వివరించారు. గ్రామ వ్యవసాయ అధికారులతో పలు అంశాలపై చర్చ జరిగిందన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఆది సతీమణి అరుణమ్మ వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి బాటలు వేయాలని మాజీ మంత్రి, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ వినతి చేశారు. శనివారం కూటమి శ్రేణులతో కలిసి ఆమె పురపాలిక పరిధిలోని 4, 5 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడప వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో పాటు ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డిని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అదే సమయంలో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో చేకూరు ప్రయోజనాలను వివరించారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక మహిళలు వీరికి సాదర స్వాగతం పలుకుతూ తిలకం దిద్దడం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ఎస్.జంగంరెడ్డి, ఎస్.జగదీశ్వర్‌రెడ్డి, పి.రమేష్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం తథ్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని భారతదేశానికి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రధాని కావడం తథ్యమని నవ్యాంధ్రప్రదేశ్‌కు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాజంపేట నియోజక వర్గం నాయకులు పసుపులేటి పవన్, పసుపులేటి ప్రదీప్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన హరిత హోటల్‌లో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఒంటిమిట్ట మండలంలోని టీడీపీ కార్యకర్తలందరు సాయంత్రం 4 గంటలకు పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, పార్టీ అభిమానులకు సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరైరాబోవు ఎన్నికల్లో కార్యాచరణ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఎన్డీఏ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని, టీడీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం విజయం కోసం కృషి చేయాలనే విషయాలపై సమావేశం ఉంటుందని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలన్నారు. రాబోయే ఎన్నికలు చాలా క్లిష్టంగా ఉంటాయని ఈసారి జగన్ మరోమారు ముఖ్యమంత్రి అయితే ఆకాశాన్ని, భూమిని, గాలిని అన్నీ అమ్ముకుంటాడని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్, దేశం బాగుపడాలంటే ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వం దోపిడీలు, మాఫియాలతో మరో బీహార్‌ను తలపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్‌వి రమణ, పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, సాలాబాద్ బుజ్జి, మండల బీసీ నాయకులు తమ్మిశెట్టి అయ్యావారయ్య, పత్తి సుబ్బ రాయుడు, బీసీ నాయకులు చల్లా రోశయ్య, బుర్రు శీను, కత్తి అయ్యవారయ్య పాల్గొన్నారు.

నవోదయకు సుహానా ఎంపిక

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని ఎగువ బత్తెన పల్లె ప్రాథమిక పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న షేక్ సుహాన నవోదయ విద్యాలయానికి ఎంపికైంది. విద్యార్థి షేక్ సుహాన ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివి నవోదయ పరీక్ష రాసి నవోదయ విద్యాలయానికి ఎంపికైంది. ఉపాధ్యాయులు జగదీష్, శ్రీనివాసులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నిష్ణాతులుగా తీర్చిదిద్దడంతో కొంతమంది ఏపీ మోడల్ స్కూల్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థి షేక్ సుహానాను, ఉపాధ్యాయులను ఎంఈఓ వెంకటసుబ్బయ్య అభినందించారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో హెల్త్ మేళా నిర్వహించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో హెల్త్ మేళా శనివారం నిర్వహించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (.డి.పి.ఎం.ఓ)డాక్టర్ రియాజ్బేగం అన్నారు. శనివారం డాక్టర్ రియాజ్బేగ్ చిన్నమండెం మండల పరిధిలోని టి.సాగిబండ పి.హెచ్.సి పరిధిలోని తూర్పు పల్లి లో నిర్వహిస్తున్న 104 సేవలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో శనివారం రోజు హెల్త్ మేళా నిర్వహించి ప్రజలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై మరియు వడదెబ్బ లపై అవగాహన కల్పించాలని,ఓ.ఆర్.ఎస్ ద్రావణం యొక్క ఉపయోగములు,అవి ఎక్కడ లభిస్తాయి,ఎలా తయారు చేసుకోవాలి వంటి వాటి గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. బుధవారం రోజు ఆరోగ్య మందిర్ లలో పనిచేసే సి.హెచ్.ఓ లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఫలితాలు ఆప్ లో అప్డేట్ చేయాలన్నారు.ప్రతీ రోజు ఓ.పి వివరాలు ఆన్లైన్ చేయాలని ప్రజలకు నిర్దేశించిన మందులు 14 రకాల పరీక్షలు అందుబాటులో ఎల్లవేళలా ఉంచే విధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం శనివారం రోజు నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ డాటాను యువిన్ పోర్టల్ లో పరిశీలించారు. ప్రతీ బిడ్డకు సమయానికి వేయాల్సిన టీకాలు గడువు లోపు వేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేయు సి.హెచ్.ఓ మరియు సచివాలయ ఏ.ఎన్.ఎమ్,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసీపీలోకి 50 కుటుంబాలు చేరిక..

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని ఇస్లాంపురంలో నివాసముంటున్న చోటు తో పాటు పలు కుటుంబాలు టిడిపిని వీడి వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. అలాగే రోటరీ పురం కు చెందిన సాకేనరేష్ తో సహా20 కుటుంబాలు టిడిపిని వీడి వైకాపా పార్టీలు చేరారు. పట్టణంలోని రాజారెడ్డి కాలనీకి చెందిన నరేంద్ర రెడ్డి , నరేష్ కుమార్ రెడ్డిలుతదితరులు టిడిపిని వీడి వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. టిడిపి నుండి వైకాపాలో చేరిన వారికి మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, బోనాల సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు కు ఆకర్షితులై టిడిపిని వీడి వైకాపా పార్టీలో చేరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల రూపు రేఖలు మార్చారన్నారు. జగన్మోహన్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినందుకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూలు, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కెమెరా హరినాథ్, కడియాల లక్ష్మీనారాయణ, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్ , వలి,కొంగన పల్లె రవి, పద్మనాభరెడ్డి, బాబయ్య, మాజీ కౌన్సిలర్ కావేటి చలపతి, పాతపాటి విష్ణువర్ధన్ ,తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో అంజాద్‌బాష ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గం లోని 19వ డివిజన్ ఎర్రముక్కపల్లి సర్కిల్ వద్ద నుండి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషా 19వ డివిజన్ ఎర్రముక్కపల్లి సర్కిల్ వద్ద నుండి గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ పార్టీ జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆకాండ మెజారిటీతో గెలిపించాలని కోరడమైనది.ఎన్నికల సమయంలో మనంవేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలి , భరోసా కల్పించేలా ఉండాలి. అలాంటి భరోసా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగింది. వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు ప్రసరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగింది. వైయస్‌ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందుతోంది.జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడప నియోజకవర్గ వైయస్‌ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరాను.అలాగే 23వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి డివిజన్ ఇంచార్జి ఇస్ క్రీమ్ రవి అధ్వర్యంలో వైసిపి అభ్యర్థి అంజాద్ బాషా గెలుపు కొరకు యువ నాయకులు ఉమేర్ ఇం టింటా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం కార్యక్ర మంలో నాయకులు సుబ్బారెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు,రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మండల అధ్యక్షులు,జిల్లా మరియు నగర అనుబం ధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



పలువురు వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని డి.నేలటూరు పంచాయతీకి చెందిన పలువురు వాలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామ పత్రాలను ఎంపీడీఓ శివమల్లేశ్వరప్పకు అందజేశారు. 50ఇళ్లకు తాము ప్రభుత్వ పథకాలు అందజేసేవారమని, తమపై ఎలాంటి ఒత్తిడిలు లేవని స్వచ్ఛందంగానే రాజీనామా చేశామని అన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తాము మళ్లీ విధుల్లో చేరుతామని స్పష్టం చేశారు.

విజయవంతంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరులో ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజులు పాటు అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. విద్యాసంస్థలలో విద్యార్థులకు, మహిళలకు గ్యాస్ వాడకం పైన, ప్రైవేట్ ఆసుపత్రులలో, పెట్రోల్ బంకులలో తదితర ప్రాంతాలలో కరపత్రాల ను పంచి పెట్టి స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు. ఫైర్ సిబ్బంది పి.వెంకట సుబ్బయ్య, వి.శేషయ్య(ఎల్ఎఫ్), బి నవీన్ కుమార్,డి ప్రదీప్ కుమార్ (డిఒ), వెంకటేష్ రాజు, వి సురేష్, ముని నాయక్ (ఫైర్ మేన్) పాల్గొని స్థానికులలో చైతన్యం చేసుకోవచ్చారు.

శ్రీవారి లడ్డు, ముత్యాల తలంబ్రాలు సిద్ధం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : శ్రీ సీతారాముల కళ్యాణానికి ఏప్రిల్ 22న విచ్చేసే వేలాది మంది భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదము, ముత్యాల తలంబ్రాలు సంబంధించిన పాకింగ్ శనివారం సిద్ధం అయ్యాయి. దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు లడ్డూలు (రెండు), కంకణాలు (రెండు) మరియు తలంబ్రాలతో పాటు పవిత్రమైన అక్షింతలను ఒక ప్యాక్‌లో వేసి శ్రీ సీతా శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొనే భక్తులకు పంపిణీ చేయడానికి ప్రసాదం కిట్‌లను సిద్ధం చేశారు. ఒంటిమిట్ట కళ్యాణ వేదిక ప్రాంగణంలోని పిఏసిలో జరిగిన ప్యాకింగ్ కార్యక్రమాన్ని డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి పర్యవేక్షించారు.



కాంగ్రెస్ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-మదనపల్లి: కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి శనివారం మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని మదనపల్లి పట్టణ అధ్యక్షులు రెడ్డి భాష ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బి జే పి అంటే బాబు, జగన్ పవన్ అని. వారిలో ఏ పార్టీ కి ఓటు వేసినా బీజేపీ కి ఓటు వేసినట్లేనని. బీజేపీ కులమతాల మధ్య చిచ్చు పెట్టి, సీ ఎ ఎ, ఎన్ ఆర్ సి లాంటి కొత్త చట్టాలు తెచ్చి మైనారిటీలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. అసెంబ్లీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డీ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో ప్రచారం బాగా జరుగుతోందని, మనమందరం కలసి మదనపల్లి పట్టణం మరియు చుట్టూ ఉన్న కాలనీలు ఇంకా కొన్ని ప్రాంతాలలో ప్రచారాన్ని ముమ్మరం చేసి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకోవాలి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కే భాష, సోమశేఖర్, మహమ్మద్ రఫీ, పాలేటి, రవి, మహబూబ్ పీర్, నాగరాజ, మహ్మద్ అలీ, ఖాసీం, బక్షు, మస్తాన్, అమెజాన్, శ్రీనివాసులు, షాజహాన్, ద్వారకనాథ్ రెడ్డి, అర్బాజ్, రిజ్వానా, ఆయేషా, సయ్యద్, సోను, ఈశ్వరమ్మ, సమీర్, సమీ, భయ్యా రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, గుళ్ళు, ప్రమీల, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో అధ్యాపకులకు నేషనల్ టెక్నాలజీ ఎనాల్డ్స్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్. ఎన్‌పిటి ఈల్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్ష లో 1101 మంది నమోదు చేసుకోగా 1061 మంది హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్ట్స్ లో ఆన్లైన్ పరీక్షల ను ఎన్‌పిటి ఈల్ వారు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్న ఆయన అన్నారు. ఈ పరీక్ష ల లో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను ఎన్ పి టి ఈ ల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన

రాష్టానికి చంద్రబాబు చాలా అవసరం

-నల్లారి అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: రాష్టాన్నికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు పరిపాలన ఎంతో ముఖ్యమని అన్నారు. శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పీలేరు టీడీపీ నాయకులు తిరుపతి రోడ్డు లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లారి అమరనాథ్ రెడ్డి మాటలాడుతు ఈ సాధారణ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు అయిన బీజేపీ తరుపున ఎంపీగా పోటీచేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి లను తామర పువ్వు, సైకిల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ -జనసేన - బీజేపీ శ్రేణులు, నేతలు, నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు వీర సైనికుల్లా పనిచేసి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర, శ్రీనాథ్ రెడ్డి, లక్ష్మీకర్, టీడీపీ కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ మొగిలప్ప

మృతికి కారణమైన సిఐని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మదనపల్లి సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మొగిలప్ప మృతికి కారణమైన ఎస్.ఐ, శ్రీనివాసులు,పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ను, జైల్ సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్ ను, వెంటనే సస్పెండ్ చేయాలని మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర డిమాండ్ అయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన ఉమ్మడి చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం ముత్తుకూరు పంచాయతీ ఎస్సీ కాలనీ చెందిన మొగిలప్పను పెద్ద పంజాణి పోలీసులు మద్యం అమ్ముతున్నాడని అనుమానించి తీవ్రంగా గాయపరచి,అక్రమంగా కేసు నమోదు చేసి వైద్యపరీక్షలు చేసి మదనపల్లి సబ్ జైల్ కు రిమాండ్ ఖైదీగా పంపారు ఐతే అవిటి వాడైనా మొగిలప్పపై తప్పుడు కేసు బానాయించిన పెద్దపంజాణి పోలీసులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి రిమాండ్ కు పంపడంపై పెద్దపంజాణి పోలీసులు మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో కూడా పెద్దపంజాణి ఎస్.ఐ, శ్రీనివాసులు ఎస్సీ మహిళపై తప్పుడు కేసు నమోదు చేసి రాత్రి వేళ పోలీసుస్టేషన్ లో ఉంచి ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురించేసారని స్థానికంగా ప్రజల పట్ల, పేదల పట్ల, ఎస్.ఐ, శ్రీనివాసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు మొగిలప్ప లాకప్ మృతికి కారణమైన ఎస్.ఐ, శ్రీనివాసులను, ప్రభుత్వ డాక్టర్ని, జైల్ సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్ లను వెంటనే సస్పెండ్ చేసి మేజిస్ట్రీరియల్ విచారణ చేయాలనీ ప్రభుత్వం మొగిలప్ప కుటుంబానికి 25లక్షలు ఎక్సగ్రేషియా ప్రకటించాలని అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధితులకు న్యాయం జరగాలని లేనియడల పీలేరు మాలమహానాడు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా యస్పి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల సహయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షలు జెట్టి మల్లికార్జున, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఆదరించండి :పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: వైసీపీని ఆదరించాలని యంగ్ స్టార్, వైసీపీ యువ నాయకులు, పెద్దిరెడ్డి కుటుంబ ముద్దుబిడ్డ, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. పీలేరు లోని చెన్నారెడ్డి వీధి, ముత్రాసు వీధి నందు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్బంగా పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి కి పీలేరు వైసీపీ యూత్ లీడర్ సుంకర చక్రధర్ (చక్రి),ఎంపీ పీఅర్ఓఉదయ్ కుమార్, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి హారతులతో ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జగనన్న చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఏం ఎల్ ఏ అభ్యర్థి చింతల రామచంద్రా రెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలం లోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జిల్లా మరియు మండల స్థాయి నాయకులు మహిళలు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు: నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు నియోజకవర్గం స్వర్ణాంధ్ర సృష్టికర్త నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్లే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.ఆయన పీలేరు నియోజకవర్గం కలకడ పట్టణంలో బాబు షూరిటీ-భవిషత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు.అందులో భాగంగా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఘనంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు.ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గట్టెకించి ప్రజలకు స్వక్షమైన పరిపాలన అందించడమే చంద్రబాబు లక్ష్యం అన్నారు.వచ్చే నెల13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కుతో అవినీతిని పారద్రోలి రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చునున్నారని అన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

విశాలాంధ్ర-మదనపల్లి : నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా అంగళ్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కేక్ కట్టింగ్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, మాజీ ఎంపీపీ తిమ్మరాయడు,యువత ప్రధాన కార్యదర్శి ఆయూబ్ బాషా, స్వామి,ఉప సర్పంచ్ బొగ్గు భాస్కర్, పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సూరి, కేసీ రామచంద్ర, యస్ వి ఆర్ రమేష్ లక్కమున్న అల్లంపల్లి సూరి సుందరరాజ్ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య సురక్ష తో అందరికి ఆరోగ్యం

-డాక్టర్: చంద్రశేఖర్ నాయక్

విశాలాంధ్ర-పీలేరు: - వ్యాధులు లేని సమాజం కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం తలుపుల పి. హెచ్.సి పరిధిలోని కావలిపల్లి సచివాలయము మోడల్ స్కూల్లో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యములో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో ఉన్న 414 మంది చికిత్సనిర్వహించి మందులు ఇవ్వగా ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం వివిధ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ సాధారణ వ్యాధుల నిపుణులు,డాక్టర్ శివయ్య చిన్నపిల్లల వ్యాధి నిపుణులు,డాక్టర్: సోమశేఖర్ రెడ్డి ఎముకలు కీళ్ల వ్యాధి నిపుణులు, రమేష్ బాబు కంటి వ్యాధుల నిపుణుల వారిచే కార్యక్రమంలో ఆరోగ్య సేవలు నిర్వహించారు. కార్యక్రమములో పర్యవేక్షకులు శ్రీనివాసులు,కృష్ణయ్య, కుసుమ,ఏ యన్ యం లు, సి హెచ్ ఓ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మదనపల్లి: పట్టణం నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్ గల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు జన్మదిన వేడుకలను రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన నాయకుడని 20 సంవత్సరాల ముందు ఏం జరుగుతుందో ఊహించి దానికి అనుగుణంగా నేడే ప్రణాళికలు రచించే నాయకుడని ప్రపంచంలో రాజకీయ నాయకులలో ఇటువంటి వారు అరుదుగా ఉంటారని 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా అనేక సేవలందించారని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు. ఎన్నికలలో మదనపల్లి నియోజకవర్గంలో షాజహాన్ భాషని ఎన్నుకోవడం ద్వారా మరోసారి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత నిజమో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం కూడా అంతే నిజమని వచ్చేది జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి ప్రభుత్వమని అదే విధంగా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గారికి కమలం గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ అన్వర్ భాష తెలుగు యువత గండికోట గణేష్ రాటకొండ రాజేష్ గగన్ బద్దెల రాజన్న కత్తి లక్ష్మన్న ఉమేష్ రామచంద్ర నాయుడు పూల మురళి అరుణ్ చింటూ ప్రణవ్ చలపతి రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

భూలోక స్వర్గం "ఏకశిలనగరం"

ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు- గ్యాలరీలలో 200 ఎయిర్ కూలర్‌లు ఏర్పాటు
వజ్ర కిరీటం, త్రీ డైమెన్షనల్ వేంకటేశ్వరుడు - కల్యాణం కోసం 28 ఎల్ ఈడి స్క్రీన్‌లు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ప్రాంగణం మొత్తం రంగురంగుల విద్యుత్ దీపాలతో "భూమికి దిగివచ్చిన స్వర్గం" అన్నట్టు శోభను సంతరించుకుంది. ఏకశిలానగరంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ ఎలక్ట్రికల్ గార్డెన్ విభాగాలు చేపట్టిన పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలయ సముదాయం, కళ్యాణ వేదిక వద్ద అద్భుతమైన ట్రస్ లైటింగ్‌తో ఏర్పాటు చేశారు.దేవాలయం, కల్యాణ వేదికలను కలుపుతూ రహదారుల వద్ద వివిధ దేవతామూర్తులతో కూడిన ఏడు పెద్ద, 30 చిన్న విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇందులో లక్ష్మీ వెంకటేశ్వర, సీతా రామ, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణువు, విశ్వరూపం, దశావ తారాలు వంటి పెద్ద కటౌట్లు ఉన్నాయి. అదేవిధంగా అష్టలక్ష్ములు తుంబురుడు అన్నమాచార్యులు వంటి చిన్న కటౌట్లు ఏర్పాటు చేశారు. గోపురం దీపాలంకరణ, ప్రాకారం చుట్టుపక్కల దీపాలంకరణ, శ్రీవేంకటేశ్వర స్వామి త్రీ డైమెన్షనల్ దీపాలంకరణ, ఆలయం వద్ద ఒకటి, కల్యాణ వేదిక వద్ద మరొకటి విద్యుత్ డైమండ్ కిరీటాల నమూనా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. దాదాపు 100 మంది కార్మికులు ఈ విద్యుత్ అలంకారాలను తయారు చేయడానికి నెల రోజుల పాటు పగలు రాత్రి శ్రమించారు. ఏప్రిల్ 22న సాయంత్రం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు సీతా రామ కల్యాణాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ప్రధాన ఆలయానికి సమీపంలో రెండు మరియు కల్యాణ వేదిక లోపల, చుట్టుపక్కల 26 ఎల్ ఈ డి స్క్రీన్‌లు సిద్ధంగా ఉన్నాయి. అత్యుత్తమ ఆడియో కోసం, లైన్ అర్రే సౌండ్ మెకానిజంతో రేడియో మరియు బ్రాడ్ కాస్టింగ్ ఏర్పాటు చేయబడింది. భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించి చల్లగా ఉంచడానికి దాదాపు 200 ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. కల్యాణ వేదిక ప్రధాన వేదికపై కూడా ఏసీ, ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను ఎస్ఈ ఎలక్ట్రికల్ శ్రీ వెంకటేశ్వరులు ప్రత్యక్ష పర్యవేక్షణలో డీఈలు శ్రీ చంద్రశేఖర్, శ్రీమతి సరస్వతి మరియు వారి బృందం ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

టీడీపీని ముస్లీం, మైనార్టీలు ఆదరించాలి

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీని ముస్లిం, మైనార్టీలు ఆదరించాలని, ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న ముస్లిం, మైనార్టీలు కీలకం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో ముస్లిం సమాజం మోసానికి దగాకు గురైందని, అదేవిధంగా టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మైనార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయకుండా రద్దు చేశాడని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని అనుగుణంగా దేశ సార్వభౌమత్వం, భద్రతను కాపాడుతూ, దేశ ప్రతిష్టను అనుమడింపచేసి లౌకిక విధానంలో మత సామరస్యం శాంతియుత సోదర భావంతో కూడుకున్న కులాలకు, మతాలకు అతీతంగా సమసమాజం స్థాపించడ మే తెలుగుదేవం పార్టీ లక్ష్యం అన్నారు. తమ ప్రభుత్వంలో 45244 మంది పేద ముస్లిం లబ్దిదారులకు 50శాతం సబ్సిడితో కూడుకున్న 2లక్షల వరకు రుణాలు ఇప్పించా మని, ముస్లిం విధ్యారుధ్ధల కోసం ఉర్దూ పాఠశాలలు, జూనియర్ కాలేజి, విదేశాలలో విద్య చదువుకునే అవకాశం కల్పిస్తూ ఒక్కొక్కరికి 10లక్షల చొప్పున ఆర్థికపరమైన సహకారం అందించడం జరిగిందని, దుల్హన్ పథకం కింద 38,500 మందికి రూ.50వేలు వివాహాలకు అందించా మని, అదేవిధంగా మౌజమ్, ఇమాంలకు 5వేల చొప్పున ప్రతి నెల గౌరవవేత నాన్ని అందించామని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాం లో ముస్లిం, మైనార్టీలపై హత్యలు, దాడులు ఎక్కువయ్యా యని అన్నారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్ధులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎస్ఎం బాషా, కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్, మునీర్, బేపారి జాకీర్ ఆహ్మద్, ఖలీల్‌తో పాటు పెద్దఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర -కడప : అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమము కడప అగ్నిమాపక కేంద్రం నందు ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమము నందు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీ మీరా ప్రసాద్ గారు, స్టెప్ ఆఫీసర్ శ్రీమతి సాయి గ్రేస్ మేడం గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉన్నారు. ముఖ్య అతిథి అయిన స్టెప్ ఆఫీసర్ శ్రీమతి సాయి గ్రేస్ మేడం గారు మాట్లాడుతూ అగ్ని ప్రమాద సమాచారాన్ని వీలైనంతవరకు అగ్నిమాపక కేంద్రానికి చేరవేయుటకు గాను ప్రతి ఒక్కరు కూడా అగ్నిమాపక కేంద్రం నెంబర్లను కలిగి ఉండాలి అని ఈ సందర్భంగా తెలిపి ఉన్నారు అదేవిధంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మిషనర్ శ్రీ మీరా ప్రసాద్ గారు మాట్లాడుతూ సేఫ్టీ విషయంలో రాజీ పడకూడదని సమాచారాన్ని ఇవ్వడంలో భయపడాల్సిన అవసరం లేదని అదేవిధంగా తగిన సేఫ్టీ నిబంధనలు పాటించడం ద్వారా మన సేఫ్టీ తో పాటుగా ఇతరుల సేఫ్టీని కూడా కాపాడిన వాళ్ళం అవుతావని మన ఆస్తితో పాటు ఇతరుల ఆస్తి కూడా కాపాడి దేశ అభివృద్ధికి సహకరించిన వాళ్ళము అవుతామని తెలిపియున్నా రు. ఈ కార్యక్రమమునందు డిక్సన్ ఉద్యోగులు, ప్రజలు, పాల్గొన్నారు.

సీఎం జగన్ గెలుపు.. అభివృద్ధికి మలుపు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీఎం జగన్ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి మండలం లోని వరిగ, కాటిమాయకుంట గ్రామ పంచాయతీలలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరిగ గ్రామంలోని చౌటపల్లె, శెట్టివాండ్లపల్లె,వరిగ హరిజనవాడ, వరిగ కస్పా,బలిజపల్లె,కురవపల్లె,కాటిమాయకుంట గ్రామ పంచాయతీలోని కురవపల్లె, హరిజన వాడ, రాజులపల్లె, కాటిమాయకుంట కస్పా, గుంటిమడుగు, వడ్డేపల్లె, ఎగువ వడ్డెపల్లె,దిగువ వడ్డెపల్లె,హరిజన వాడ, బండకాడ తురక పల్లె, నల్లగుండ్ల పల్లె,బొట్లచేరువు, దిన్నెమీదపల్లె లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును వివరిస్తూ, మరింత సంక్షేమ, అభివృద్ధి పాలన అందాలంటే జగన్ ను మరోసారి సీఎం ను చేయాలని ఇంటింటా ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో నున్న వరిగ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, పి జి కేంద్రం, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానుండడంతో వరిగ గ్రామం ఎంతో అభివృద్ధి చెందనుండడంపై గ్రామస్థులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. రాయచోటిని జిల్లా చేయడంలో మీరు చేసిన కృషి ఆమోఘమని, చరిత్రలో నిలుస్తారంటూ ప్రతి ఇంటా వరిగ గ్రామ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి కృషిని ప్రశంసించారు. వరిగ గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వరిగ హరిజనవాడలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. దళిత మహిళలు, ప్రజలు కర్పూర హారతులుపట్టి, గజమాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు.జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దళితుల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితోద్దారకుడుగా పేరొందారంటూ హరిజన వాడ వాసులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. కాపునేస్తం తమకు వరంలా మారిందని బలిజ కుటుంబాల మహిళలు ఇంటింటా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు.45-60 ఏళ్ల మధ్య గల బలిజ మహిళలకు ఏటా రూ 15 వేలు ఆర్థిక సహాయం అందుతుండడం తమ ఆర్థికాభివృద్ధికు దోహదపడుతోందని, సీఎం జగనన్న మేలు మారువలేమంటూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేరడంపై వరిగ గ్రామంలో ఇంటింటా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి.ఈ గ్రామంలోనే 350 పక్కా గృహాలు మంజూరు కావడం, అర్హులైనవారందరికీ పక్కా గృహాలు రావడం, అన్ని మౌలిక వసతులుతో జగనన్న కాలనీ ఏర్పాటవుచుండడం ఇంటింటా ఆనందాలు వ్యక్తం చేశారు. ఈ గ్రామంలోనే వివిధ సంక్షేమ అభివృద్ధి ఫలాలు పెద్దయెత్తున అందాయి.

..తప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి) హక్కు వైసీపీకే ఉంది తప్ప మరే రాజకీయ పార్టీకి లేదన్నారు.పొదుపు సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తానని చెప్పి చంద్రబాబు నిలువునా మోసం చేశారన్నారు. ఆ రుణాలు మొత్తాన్ని జగనే చెల్లించారన్నారు. 2024 మే 13 న జరిగే ఎన్నికలలో ఎంపీ మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసుల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి మరోసారి జగన్ ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,70,000 మందికి పథకాలు అందించామన్నారు. ఈ విషయాన్ని కార్యకర్తలు నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. బిజెపి టిడిపి జనసేన కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం 2,200 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ముస్లిం మైనార్టీల కోసం ఈద్గా మైదానం కోసం 10 కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని కేటాయించి సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమన వర్మ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, సీనియర్ నాయకులు కౌ రెడ్డి సిద్దయ్య, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, జిల్లా కోఆప్షన్ నెంబర్ అన్వర్ భాష మైనార్టీ నాయకులు ముజీబ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఆదాం సాహెబ్ ,అంబటి మురళి కంపరాజు నాగేంద్రరాజు, జయపాల్ రెడ్డి, తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

..టీడీపీ అధికారంలోకి వస్తుంది

(మొదటి పేజీ తరువాయి) మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రా రెడ్డిని ఖాజిపేటలో ఆయన స్వగృహం లో పుట్టా సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి ధన్యవాదములు తెలిపినారు.

..హనుమంత సేవ

(మొదటి పేజీ తరువాయి) అలంకారంలో నాలుగు మాడ వీధుల గుండా దర్శనమిచ్చారు. భాజాభజంత్రీలు, కోలాటం నడుమ స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అందరికీ రామాలయం వద్ద, కల్యాణ వేదిక వద్ద భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ధ్రువ

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధ్రువ కుమార్ రెడ్డి పేరు ప్రకటించారు. ఆ మేరకు ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి చేతుల మీదుగా శనివారం కడపలో బి ఫామ్ పత్రాన్ని ధ్రువ కుమార్ రెడ్డికి అందజేశారు. అసెంబ్లీ అభ్యర్థిగా ధ్రువ కుమార్ రెడ్డి పేరు ప్రకటించడంతో గత కొంత కాలంగా నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది. పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం ముద్దప్ప గారి పల్లె గ్రామానికి చెందిన ధ్రువ కుమార్ రెడ్డి ఎంబీఏ పూర్తి చేశారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. ఈ క్రమంలో ధ్రువ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. అలాగే ఏఐసీసీ నెంబరుగా, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. సుదీర్ఘకాలం పాటు సేవలందించిన ధ్రువ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వంపై ఆ పార్టీ అధిష్టానం మొగ్గు చూపింది. తనకు అప్పగించిన బాధ్యతలను త్రికరణ శుద్ధితో, చిత్తశుద్ధితో కృషి చేస్తానని ధ్రువ కుమార్ రెడ్డి ఈ సందర్బంగా వెల్లడించారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు.

చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటాం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చిరు వ్యాపారస్తుల కు అండగా ఉంటామని వారి అభివృద్ధికి తోడ్పడుతామని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలోని 32వ డివిజన్ హనుమప్ప వీధి. వై వి స్ట్రీట్ లో కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డిని అసెంబ్లీ అభ్యర్థి మాధవి ని గెలిపించమని ప్రచారం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో వ్యాపారస్తులు అన్ని విధాల నష్టపోయారని తెలిపారు. వ్యాపారస్తులకు టాక్స్ ల రూపంలో జీఎస్టీ రూపంలో వ్యాపారస్తులకు శాపంగా మారాయని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తానే వ్యాపారస్తులకు అండగా నిలబడి వారి అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి కడప అసెంబ్లీ మేనిఫెస్టోలో పొందు పరిచిన చిరు వ్యాపారస్తులు అండగా ఉంటాం అనే విష యం వివరిస్తూ ప్రచారం చేయడమైనది. ఈ కార్యక్రమంలో నగర వాణిజ్య విభాగం మహిళా అధ్యక్షురాలు కోట విజయలక్ష్మి. టిడిపి శ్రేణులు ప్రేమ్ కుమార్. ఏ రమణారెడ్డి. తులసమ్మ వరలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచండి

విశాలాంధ్ర - చెన్నూరు : రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచాలని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గుమ్మల మల్లికార్జునరెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్ లు పేర్కొన్నారు. శనివారం చెన్నూరులోని 66,67 బూతులలో బాబు షూరిటీ భవిష్యత్తు కు గారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు. ప్రతి మహిళకు అన్ని విధాల తెలుగుదేశం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, వారికోసం ప్రత్యేకించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అన్సారి, రఫిక్, గౌస్, అబ్దుల్లా, ఇబ్రహీం, యూనస్, సందాని, మునీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డికి మద్దతుగా శనివారం మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు మెట్టుపల్లె అనురాధ, అరుణ, నంద్యాల మీనా, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సతీమణి జ్యోతిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అరాచక పాలనను తరమికొట్టి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లేటి ప్రభాకర్ రెడ్డి, పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బాబుల్‌రెడ్డి, బద్వేలి ప్రభాకర్ రెడ్డి, రెడ్డయ్య, జయరామిరెడ్డి, మహిళా నాయకురాలు భోగాల లక్ష్మినారాయణమ్మ, భోగాల శివకళ్యాణి, బిజెపి నాయకులు కోనేటి కృష్ణప్రదీప్, రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఆర్ కె స్ట్రీట్ శ్రీరాములు బజార్ లో వనిత మ్యాచింగ్ సెంటర్ సంద్రా మధుసూదన రావు, హరతి, ఆధ్వర్యంలో రామాల యంలో కడప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాధవి రెడ్డి ని పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ని హరిప్రసాద్ ని గోవర్ధన్ రెడ్డి ని జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెన్నం శెట్టి,మురళీకృష్ణ, నగర అధ్యక్షులు శ్రీరా ములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చెన్నం శెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ సభ్యులందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని మాధవరెడ్డిని గెలిపించాలని కోరారు వైసీపీ ప్రభుత్వంలో బోర్డుకు పన్ను ట్రేడ్ లైసెన్స్, చెత్త పన్నుతో పాటు అనేక విధాలుగా వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టి,వాలంటీర్లు రౌడీయిజంగా పన్నులు వసూలు చేశారని డిప్యూటీ సీఎం దృష్టికి మేయర్ దృష్టికి తీసుకెళ్లిన న్యాయం జరగలేదని అలాగే మున్సిపల్ పన్నులు ప్రతి రూమ్ కు సంవత్సరానికి 15% పెం చారని అందుచేతనే వైసిపికి వ్యాపార స్తులు ఎవరు కూడా ఓటు వెయ్యకూ డదని తీర్మానం చేశారు, వ్యాపారస్తుల్లో తెలుగుదేశం పార్టీకి అపూర్వ స్పందన వచ్చిందని చెన్నంశెట్టి మురళీకృష్ణ అన్నారు, అలాగే ఆర్యేవం స్ట్రీట్ బికేఎం స్ట్రీట్ లలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు.

ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర సంక్షేమం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యపడుతుందని మండల టీడీపీ యువనేత మల్లెల రవీంద్ర రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండలంలోని జి. ఉప్పలపాడు గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు ఉద యం, మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చంద్రబాబు సీఎం, భూపేష్ రెడ్డి కడప ఎంపీ, జమ్మలమడుగు ఎమ్మెల్యే గా ఆదినారాయణ రెడ్డి గెలవాలని ఆంజనేయ స్వామి కి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రములోని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి టీడీపీ కట్టుబడిందని అన్నారు. కడప పార్లమెంట్ అభి వృద్ధికి భూపేష్ కృషి చేస్తా రని భూపేష్ భారీ మెజారి టీ తో గెలవడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మల్లెల సుబ్బారెడ్డి, వెంకట లక్షుమ్మ, నాగముని రెడ్డి, నిరాజ్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు మల్లెల సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి ని అభినందించారు.

దోమలను నివారించాలి

విశాలాంధ్ర-రాయచోటి: దోమల నివారణతోనే జ్వరాలు నివారించవచ్చు అని సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ రాణి తెలిపారు. శనివారం దుద్యాల గ్రామం పెద్ద జంగం పల్లెలో ఫైరే త్రియం పిచికారి చేపట్టారు. లార్వాలను గుర్తించి నాశనం చేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. జ్వరాల బారిన పడకుండా ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పూర్ణమ్మ, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, సచివాలయం ఏఎన్ఎం దుర్గ ,ఆశా వర్కర్ వారాధి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో పుట్టా ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటిని తిరుగుతూ తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్ల సమస్యలను తెలుసుకుంటూ వచ్చేది మన ప్రభుత్వమే మీ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఇందిరమ్మ కాలనీలో పుట్టా సుధాకర్ యాదవ్ కు ప్రజల నుండి అనూహ్యస్పందన లభించింది. తమ ఓటు పుట్టా సుధాకర్ యాదవ్ కు వేస్తామని తమ సమస్యలను తీర్చాలని ఓటర్లుఆయనను అభ్యర్థించారు. స్థానిక టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. వికలాం గులు సైతం పుట్టా సుధాకర్ యాదవ్ కు ఒక అవకాశం ఇవ్వాలని పూజలు నిర్వహించి ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు కలుపుకొని ఏదైనా తప్పొప్పులు జరిగిన వాటిని భరించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచేందుకు శాయ శక్తుల కృషి చేయాలని నాయకులకు, ప్రజలకు వివరించారు. ఈ సమయం చాలా విలువైనదని భేదాభిప్రాయాలు లేకుండా 20 రోజులు కష్టపడిగెలుపుకు కృషి చేయాలని కోరారు. కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ కాలనీ ప్రజలలో అనూహ్య స్పందన వచ్చింది. కాలనీవాసులు నాలుగు సమస్యలను అడిగారు దేవస్థానం, స్మశానము,విద్యుత్ సమస్య, రోడ్లు అడిగారని వాటిని తప్పక నెరవేరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు అవకాశం ఉన్న ప్రతి చోట ఓట్లు వచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గ ఇన్ఛార్జ్ పందిటి మల్లోత్ర, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, బి.పి.సుధాకర్ రెడ్డి, బి.ఎన్. శ్రీను, బి. ఎన్. శ్రీనివా సులు, కటారి కృష్ణ, ఆర్ శ్రీనివాసు లు, ఆకుల కృష్ణయ్య, మేకల బాబు, చెంచురామయ్య, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సోముల వారిపల్లె పంచాయతీ పెన్నానగర్ 16, 17,18 వార్డులలో శనివారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి సోదరుడు, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, మహమ్మద్ గౌస్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ వాసు, షామీర్, ఆరీఫ్, సుబ్బరాయుడు, షరీఫ్, బాబు, పల్లేటి రాముడు, సుబ్బారెడ్డి, గంగాధర్, రామచంద్రారెడ్డి, వెల్లాల భాస్కర్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సుధా లావణ్యకు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం మనో విజ్ఞాన శాస్త్ర శాఖ స్కాలర్ డి. సుధా లావణ్య కు వైవియు డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆ శాఖ సహ ఆచార్య లు డాక్టర్ వి.లాజర్ పర్యవేక్షణలో "సంధ్యత్వం ఉన్న మహిళల్లో వైవాహిక సర్దుబాటు, మానసిక ఆరోగ్యంపై ఒత్తిడి, జీవన నాణ్యత ప్రభావం"అనే అంశంపై పరిశోధన చేసి రూపొందిం చిన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాల య పరీక్షలు విభాగానికి సమర్పిం చారు. వైవియు ఉపకులపతి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గదర్శకంలో నియమితులైన నిపుణుల బృందం సుధా లావణ్య రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు సుధా లావణ్య కు డాక్టర్ ప్రొసీడింగ్స్ ను వైవియూ పరీక్ష నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. పరిశోధకురాలు లావణ్య రాసిన పలు పరిశోధన పత్రాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా పరిశోధకురాలును వైవియూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, కులసచివుల ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి, ఉప ప్రధానాచార్యులు షావలిఖాన్, సైకాలజీ శాఖ ఆచార్యులు, స్కాలర్లు విద్యార్థులు అభినందించారు.